జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348


# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

పబ్లిష్ TG/AP , సోమవారం 22 డిసెంబర్ 2025
సంపుటి 01, సంచిక 206 , పేజీలు 04

## తెలంగాణ నదీ జలాల కోసం మరో ఉద్యమం..

# 'నేనే వస్తా'.. రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్..




**హైదరాబాద్** సందేశం టైమ్స్ : హైదరాబాద్, డిసెంబర్ 21: చాలా కాలం తరువాత మీడియా ముందుకు వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటి వరకు ఒక లెక్క... ఇక నుంచి మరో లెక్క అంటూ కాంగ్రెస్ సర్కార్‌కి తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ సర్కార్‌పై డైరెక్ట్ వార్ ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణకు ద్రోహం చేస్తున్నాయని.. తాము చూస్తూ ఊరుకోబోమన్నారు. రెండేళ్లు ఆగామని.. ఇకపై ప్రభుత్వాన్ని అడుగడునా నిలదీస్తామన్నారు. బహిరంగ సభలు పెడతామని.. జనంలోకి తానే నేరుగా వస్తానని ప్రకటించారు. ఇకపై రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని కేసీఆర్ ప్రకటించారు. ఇంట్లోకి వచ్చి దోచుకుపోతామంటే ఊరుకుంటామా? అని ప్రశ్నించారు.ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందాలే తప్ప.. వేరే ధ్యాసే లేదని కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. సర్కార్ విధానాలను ఎక్కడికక్కడ నిలదీస్తామని.. అన్యాయాలపై ప్రశ్నిస్తామన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లు కొనే దిక్కు లేదు.. యూరియా ఇచ్చే సిస్టమ్ లేదని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగమాగం చేస్తుందన్నారు. వీరి పాలనా విధానాలు గమనిస్తుంటే.. అసలు తెలంగాణలో ప్రభుత్వం ఉందా? నిద్రపోతుందా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ఎంతసేపు భూములు అమ్ముకుందామనే యావలోనే ఉంటే ఎలా? అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఎండగడతామని, ఉద్యమాలు చేపడతామన్నారు. భారీ బహిరంగ సభలు పెడతామని.. తాను ఆ సభకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటుందని.. అందుకే తాము ముందడుగు వేస్తామన్నారు.'ఇవాళ్టి వరకు ఒక లెక్క.. రేపటి నుంచి మరో లెక్క.. ఎక్కడికక్కడ నిలదీస్తా.. తోలు తీస్తాం. మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉంది. మేం ఉద్యమించక తప్పదు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వం ఉంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వం. జలదోపిడీ విషయంలో పోరాటాలు చేస్తాం. రాష్ట్ర హక్కును రక్షించుకోవడానికి ఫైట్ చేస్తాం. కళ్ల ముందు ఇదంతా జరుగుతుంటే మౌనంగా ఉండాలి, ఇష్టానుసారం మాట్లాడుతామంటే కుదరదు. ఇక నుంచి ప్రత్యక్ష పోరాటం చేస్తాం' అని కేసీఆర్ రాజకీయ యుద్ధం ప్రకటించారు.

కేసీఆర్ షాకింగ్ కామెంట్స్ సమైక్యాంధ్రలో మహబూబ్‌నగర్ జిల్లా వివక్షకు గురైందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సమైక్యాంధ్రలో కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు కలిసి మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు ద్రోహం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణ నదీ జలాలకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. తెలంగాణపై ఆర్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు మరో ఉద్యమం చేపడదామని పిలుపునిచ్చారు. ఇవాళ(ఆదివారం) తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కేసీఆర్.ఈ సమావేశంలో పాలమూరుకు జరిగిన ద్రోహంపైనే చర్చించామని అన్నారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ.. మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేశాయని ఆరోపించారు. .

మహబూబ్‌నగర్‌లో కృష్ణా నది 300 కిలోమీటర్లు ప్రవహిస్తోందని వివరించారు. 174 టీఎంసీలు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులకు రావాల్సి ఉందని తెలిపారు. విభజనతో మహబూబ్‌నగర్‌కు చాలా నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రతిపాదిత ప్రాజెక్టులను మార్చొద్దని SRCలో స్పష్టంగా ఉందని తెలిపారు. ఈ విషయంపై బ్రిజేష్ ట్రైబ్యునల్‌కి కూడా అనేకసార్లు విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు కేసీఆర్.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచానని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ సర్కార్ ఎందుకు నిలిపివేసిందని నిలదీశారు. బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రైతులను రాచి రంపాన పెడుతోందని మండిపడ్డారు. రైతులకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమని వాపోయారు. తాము అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్లు పాతాళంలో ఉన్నా పట్టుకువస్తామని హెచ్చరించారు కేసీఆర్.తమ హయాంలో పాలమూరు, నల్లగొండ జిల్లాలను అద్భుతంగా తీర్చిదిద్దామని వ్యాఖ్యానించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పడావు పెట్టారు? అని ప్రశ్నించారు. ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని.. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై మండల, జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. కృష్ణా జలాల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆవేశంగా ఉన్నారని అన్నారు. ప్రతిపక్షంగా మన బాధ్యతను నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. మరో 20 రోజుల్లో పాలమూరులో భారీ బహిరంగ సభ పెడతామని కేసీఆర్ పేర్కొన్నారు

## రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన హాస్యనటుడు బ్రహ్మానందం



సందేశం టైమ్స్ : హైదరాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను స్వయంగా గీసిన ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని రాష్ట్రపతికి బహూకరించారు. బ్రహ్మానందం అందించిన కళాఖండాన్ని రాష్ట్రపతి ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన బ్రహ్మానందం, నటుడిగా మాత్రమే కాకుండా చిత్రకళపై ఉన్న అభిరుచిని ఈ సందర్భంగా ప్రదర్శించడం విశేషంగా నిలిచింది.



ఉత్తమ్ కుమార్ రెడ్డి

## నీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులపై ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ భేటీలు

సందేశం టైమ్స్ : తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేడు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రంలోని కీలకనీటిప్రాజెక్టులకుసంబంధించిన పర్యావరణఅనుమతులఅంశంపై కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయనకలవనున్నారు.ఈభేటీలో పెండింగ్‌లో ఉన్న అనుమతులు, త్వరితగతిన క్లియరెన్సులు ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించనున్నారు. అలాగే రేపు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశమై,తెలంగాణనుంచివరి ధాన్యం సేకరణపై చర్చించనున్నారు.రైతులకుమేలు కలిగేలా కేంద్రం నుంచి పూర్తి సహకారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఈసందర్భంగా కోరనున్నట్లుసమాచారం.

## రాష్ట్రపతి 'ఎట్ హోమ్' కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు



ఎట్ హోమ్' కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ

సందేశం టైమ్స్ : గౌరవ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు ఏర్పాటు చేసిన 'ఎట్ హోమ్' కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారితో కలిసి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పాల్గొన్నారు. హైదరాబాద్ బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రముఖులు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ గారు హాజరయ్యారు. అలాగే పలువురు మంత్రులు, న్యాయమూర్తులు, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నగర ప్రముఖులు, త్రివిధ దళాలకు చెందిన అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరై రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిశారు.




మిషన్ భగీరథ కార్మికులు

## పెద్ద శంకరంపేటలో మిషన్ భగీరథ కార్మికుల ఆవేదన

## ఐదు నెలలుగా జీతాలు బకాయి – పట్టించుకోని అధికారులు

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి21డిసెంబర్( పోచారం ఫిల్టర్ ప్లాంట్లో పని చేస్తున్న కార్మికుల ఆవేదన )పెద్ద శంకరంపేట మండలంలో మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పట్టించుకునే నాధుడే లేడని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఆపరేటర్ సాయి రెడ్డి, మరియు అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ,జీతాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారింది”అని వాపోయారు.అలాగే మిషన్ భగీరథ వాటర్ ఫిల్టర్ పైపులలో లీకేజీలు ఏర్పడినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికులు ఆరోపించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమని తెలిపారు.తక్షణమే మిషన్ భగీరథ కార్మికులందరికీ పెండింగ్ జీతాలు చెల్లించి, సమస్యలకు పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథకు చెందిన పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## జోగిపేటలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం




తెలంగాణ | సంగారెడ్డి జిల్లా

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 31డిసెంబర్ , జోగిపేట మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం (21-12-2025) జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి శ్రీ మహమ్మద్ అసదుల్లా షరీఫ్ గారు, జూనియర్ సివిల్ జడ్జి-కమ్-చైర్మన్, మండల న్యాయ సేవా సమితి, జోగిపేట అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి స్వాతి గౌడ్ గారు పాల్గొన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయవాదులు శ్రీ చంద్రారెడ్డి గారు, శ్రీ షా నవాజ్ అలీ గారు సక్రియంగా పాల్గొని మొత్తం 250 కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ మహమ్మద్ అసదుల్లా షరీఫ్ గారు మాట్లాడుతూ,“జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను తక్కువ సమయంలో, ఎటువంటి ఖర్చు లేకుండా స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవచ్చు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. జాతీయ లోక్ అదాలత్ ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు.



## ఘనంగా పల్వట్లగ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి21డిసెంబర్ , వట్పల్లి మండల పరిధిలోని పల్వట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముదిరాజ్ ముద్దుబిడ్డ బోయిని ప్రణీత్ కుమార్ జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పల్వట్ల గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, “ఎల్లప్పుడూ గ్రామంలోనే ఉంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే యువకుడు ప్రణీత్ కుమార్. సేవాభావంతో ముందుకు సాగుతూ నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలి” అని కొనియాడారు.

అనంతరం ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయి బాబా కేక్ కట్ చేసి అందరికీ తినిపిస్తూ ప్రణీత్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మరవెల్లి ఉపసర్పంచ్ బూమయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయి బాబా, సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మంగలి ప్రవీణ్, అభి, అబేద్, రవి, రాజు, సచిన్ (సందీప్), జగదీశ్, నురాంధయ్య స్వామి తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 361 కేసులు పరిష్కారం

### కోర్టు జడ్జి మంథని శ్రీధర్





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21డిసెంబర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నారాయణఖేడ్ పట్టణ మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖేడ్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మంథని శ్రీధర్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మంథని శ్రీధర్ మాట్లాడుతూ, “జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో మొత్తం 361 కేసులను పరిష్కరించగలిగాం. కక్షిదారులు స్నేహపూర్వకంగా, తక్కువ సమయంలో, ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా కేసులు పరిష్కరించుకోవాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం” అని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భోజిరెడ్డి, న్యాయవాదులు మారుతి రెడ్డి సహా పలువురు న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మహాత్మ గాంధీ పేరు ఉపాధి హామీ పథకంలో తొలగించుటకు నిరసనగా

సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (డిసెంబర్ 21) మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగింపునకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



చిన్న పట్ల మల్లేశ్వరమ్మ

## మరవెల్లి గ్రామ పాలకవర్గ ప్రమాణస్వీకారానికి ఆహ్వానం


సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21డిసెంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మరవెల్లి గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. తమ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి సహకరించిన గ్రామ పెద్దలకు, యువతకు, మహిళలకు, అన్ని కుల సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి మాట్లాడుతూ, “మా విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాం. గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతాం” అని పేర్కొన్నారు. మరవెల్లి గ్రామ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఈ నెల 22వ తేదీ (డిసెంబర్ 2025) సోమవారం ఉదయం 11.35 గంటలకు మరవెల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు హాజరై ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరి, ఉపసర్పంచ్ వెండుకోల్ భూమయ్య తో పాటు వార్డ్ మెంబర్లు పాల్గొననున్నారు.



## మరవెల్లి గ్రామ ప్రజలందరికీ ఆహ్వానం

సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (డిసెంబర్ 21) వట్టిపల్లి మండల్ మరవెల్లి గ్రామ ప్రజలందరికీ మరియు పెద్దలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరవెల్లి గ్రామ ప్రజానీకానికి

మరవెల్లి గ్రామ ప్రజలకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు.. నా వెంట అహర్నిశలు శ్రమించి నా గెలుపుకు కృషి చేసిన పెద్దలకు మరియు యువకులకు మరవెల్లి గ్రామ ప్రజానీకానికి నా వెంట అహర్నిశలు శ్రమించి నా మహిళలకు గెలుపుకు కృషి చేసిన పెద్దలకు మరియు యువకులకు మహిళలకు అన్ని కుల సంఘాలకు వారందరికీ ధన్యవాదములు తెలుపుతూ తేది.. 22/12/2025.రోజునా 11:35.గంటలకు. మరవెల్లి గ్రామ పాలక వర్గ ప్రమాణస్వీకారానికి అందరూ వచ్చి ఆశీర్వాదించగలరని హృదయ పూర్వక ప్రార్థన.. కార్యస్థలం.. మరవెల్లి. రైతు వేదిక.... మీ సర్పంచ్. చిన్నపట్ల మల్లేశ్వరి.ఉపసర్పంచ్. వెండుకోల్ బుమన్న. &వార్డ్ మెంబర్లు



## ఎంపీ, ఎమ్మెల్యే వారి సహకారంతో కాంగ్రెస్‌కు భారీ విజయం

సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 21 డిసెంబర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఈ నెల 17న నిర్వహించిన మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 223 గ్రామపంచాయతీలకు గాను కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 166 మంది సర్పంచులు గెలుపొందగా, ఇందులో 27 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఇతర పార్టీల ఫలితాలను పరిశీలిస్తే టీఆర్ఎస్ మద్దతుతో 52 మంది, బీజేపీ మద్దతుతో 5 మంది సర్పంచులు విజయం సాధించినట్లు వెల్లడైంది.

ఈ ఫలితాలపై రాజకీయ విశ్లేషకులు స్పందిస్తూ, "ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి వారి సమిష్టి కృషి వల్లే కాంగ్రెస్ పార్టీకి ఈ స్థాయిలో విజయాలు దక్కాయి" అని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం నేపథ్యంలో రానున్న జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికలపై నియోజకవర్గంలో రాజకీయ ఆసక్తి నెలకొంది. ఈ ఫలితాలు భవిష్యత్ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపనున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## పత్తి మిల్లులో భారీ అగ్నిప్రమాదం

### సంఘటనాస్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పి. చంద్రశేఖరరెడ్డి

సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి21డిసెంబర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కంగ్టి మండలం తుర్కవడగాం గ్రామంలో ఉన్న సమర్థ్ కాటన్ పత్తి మిల్లులో ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మిల్లులో భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనాస్థలానికి చేరుకొని శ్రమించి మంటలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పి. చంద్రశేఖరరెడ్డి ఆదివారం స్వయంగా సంఘటనాస్థలానికి చేరుకొని మిల్లును పరిశీలించారు. అగ్నిప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను యాజమాన్యం, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఘటన జరగడం విచారకరం. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దామ నాగన్న, కాశినాథ్, మస్తాన్, మణిరామ్ (సర్పంచ్), లక్ష్మణ్ రాథోడ్, రామకృష్ణ, రాజు, మిల్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 'రేపటి నుంచి తోలు తీస్తాం' — కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ తీవ్ర విమర్శలు

సందేశం టైమ్స్ TG: మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వడ్లు, పత్తి కొనడానికి దిక్కులేదని, చివరకు రైతులకు యూరియా సరఫరా చేయడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివితేటలు లేవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు యూరియా కోసం చెప్పులు అరిగే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. యూరియా కోసం యాప్ అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని, ఏ గోదాంలో యూరియా అందుబాటులో ఉందో చెప్పేందుకు యాప్ ఎందుకని ఎద్దేవా చేశారు. ఇక ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహిస్తామని, తాను స్వయంగా హాజరవుతానని కేసీఆర్ స్పష్టం చేశారు. 'ఇవాళ వరకు ఒక కథ... రేపట్నుంచి వేరే కథ... తోలు తీస్తాం' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘాటైన హెచ్చరికలు జారీ చేశారు.



# మెరిశారు అందరూ... అదిరింది గ్లామరు

## 2025లో తెలుగు తెరపై కథానాయికల హవా

సందేశం టైమ్స్ : 2025 సంవత్సరంలో తెలుగు సినిమా తెరపై కథానాయికల గ్లామర్, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కథానాయికలంతా కళ్లముందుకొచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. అందంతో కవ్వించడమే కాకుండా, కొద్దిమంది నటనతోనూ తమ సత్తా చాటారు. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా ఇటు ప్రేక్షకులను, అటు చిత్ర పరిశ్రమను ఆకర్షించడంలో ఈ ఏడాది కథానాయికలు విజయం సాధించారు. అతిథి పాత్రలైనా, పూర్తిస్థాయి కథానాయిక పాత్రలైనా తమ ఉనికిని బలంగా చాటుకున్నారు. ముఖ్యంగా గత కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉన్న కొందరు కథానాయికలు కూడా ఈ ఏడాది మళ్లీ తెరపై మెరిసి అభిమానులను ఆనందపరిచారు. గ్లామర్‌తో పాటు ప్రతిభకు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ కాలంలో, 2025 టాలీవుడ్ కథానాయికల సంవత్సరం అనేలా నిలిచింది.




# జెమీమా ఊచకోత... తొలి టీ20లో శ్రీలంకపై భారత్ ఘన విజయం

సందేశం టైమ్స్ : భారత్–శ్రీలంక మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శనతో ఘన విజయం సాధించింది. ముఖ్యంగా జెమీమా రోడ్రిగ్స్ బ్యాటింగ్‌లో చేసిన ఊచకోత మ్యాచ్ గమనాన్ని పూర్తిగా భారత్ వైపు తిప్పింది. కీలక సమయంలో ధాటిగా ఆడిన జెమీమా, బౌండరీల వర్షం కురిపిస్తూ శ్రీలంక బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించింది. టాప్ ఆర్డర్‌లో వికెట్లు పడినప్పటికీ, జెమీమా బాధ్యతాయుతమైన ఆటతో పాటు వేగవంతమైన రన్స్ సాధించి జట్టును గట్టి స్థితిలో నిలిపింది. ఆమెకు మిడిల్ ఆర్డర్ నుంచి వచ్చిన సహకారం స్కోరు మరింత పెరగడానికి దోహదపడింది. లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక జట్టు భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తడబడింది. పవర్‌ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోయిన లంక జట్టు ఒత్తిడిలోకి వెళ్లింది. భారత స్పిన్నర్లు, పేసర్లు సమన్వయంతో బౌలింగ్ చేస్తూ పరుగుల ప్రవాహాన్ని కట్టడి చేశారు. ఫలితంగా శ్రీలంక నిర్ణీత ఓవర్లలో లక్ష్యానికి చేరుకోలేక ఓటమి చవిచూసింది. ఈ విజయంతో సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. జెమీమా రోడ్రిగ్స్ ప్రదర్శన మ్యాచ్‌కే కాకుండా సిరీస్‌కే టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశముందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




# ఏపీ మహిళలకు శుభవార్త: రూ.2 వేలు చెల్లించకుండానే ఉచిత గ్యాస్ పథకం అమలు

సందేశం టైమ్స్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఉజ్వల యోజన (PMUY)తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం / దీపం–2 పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నట్లు అధికారికంగా స్పష్టం అయ్యింది. ఈ పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందేందుకు సాధారణంగా చెల్లించాల్సిన రూ.2 వేల వరకు ఖర్చును ప్రభుత్వం భరిస్తుండటంతో, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని వెల్లడించింది. ఈ పథకం ద్వారా మహిళల పేరుపై గ్యాస్ కనెక్షన్ ఉన్న కుటుంబాలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయనున్నారు. గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసిన అనంతరం సబ్సిడీ మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంది. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు వంట ఖర్చులు గణనీయంగా తగ్గనున్నాయి. వైట్ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, గ్యాస్ కనెక్షన్ వివరాలు కలిగిన మహిళలు ఈ పథకానికి అర్హులుగా ఉంటారు. పూర్తి సమాచారం కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లు లేదా సమీప గ్యాస్ ఏజెన్సీలు, పౌర సరఫరాల కార్యాలయాలను సంప్రదించాలని అధికారులు సూచించారు.




# డ్వాక్రా మహిళలకు శుభవార్త: ఏపీ ప్రభుత్వం రూ.15,000 రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేయి!

సందేశం టైమ్స్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా (DWCRA) మహిళల కోసం మరో శుభవార్త ప్రకటించింది. తాజాగా వచ్చిన నిర్ణయాన్ని ప్రకారం కొత్తగా ఏర్పడిన DWCRA సంఘాలEach ఒక్కరికీ ₹15,000 రివాల్వింగ్ ఫండ్ వారి సంఘం ఖాతాలో మంజూరు చేయబడింది, ఇది తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇవ్వబడుతుంది. దీనివల్ల సంఘాల ఆర్థిక శక్తి పెరిగి స్వయం ఉపాధికి అవకాశాలు విస్తరించాలని అధికారులు ఉద్దేశించారు. ఈ రివాల్వింగ్ ఫండ్ నుంచి అందిన నిధులను మహిళలు చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాల కోసం ఉపయోగించి తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ప్రభుత్వం తెలిపిందేమంటే, ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదం జరుగుతుందని స్పష్టం చేసింది. డ్వాక్రా సంఘాల మహిళలకు ఇది మంచి ఆర్థిక మద్దతుగా మారుతుందని స్థానిక నాయకులు, మహిళలు అభిప్రాయిస్తున్నారు. మరిన్ని పథకాల ద్వారా మహిళల స్వయం ఉపాధి మరియు సామాజిక వృద్ధికి ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయి.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.